## క్లుప్తంగా

### వయో వృద్ధులను గౌరవించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సులోచనారాణి

గూడూరురూరల్: వయోవృద్ధులను గౌరవించాలని, తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో బిడ్డలు అండగా నిలవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బీవీ సులోనారాణి అన్నారు. పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో సోమవారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సులోచనారాణి మాట్లాడుతూ తల్లిదండ్రులను నిరాధరణకు గురిచేస్తే చట్టరీత్యా నేరమన్నారు. తల్లిదండ్రుల పేరున ఆస్తి ఉండి, బిడ్డలు వారిని తరిమేస్తే తల్లిదండ్రులకు ఆ ఆస్తి వచ్చేలా చట్టాలున్నాయన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. అలాగే కోర్టు భవన సముదాయంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భాగ్యలక్ష్మి, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

### వృద్ధులకు పండ్లు, రొట్టెల పంపిణీ




పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న లియాఫీ ప్రతినిధులు

గూడూరురూరల్: ఎల్ఐసీ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం లియాఫీ(లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గమళ్లపాళెం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గూడూరు లియాఫీ అధ్యక్షుడు ఎం శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ఇన్సూరెన్స్ సేవలను అందిస్తున్న లియాఫీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంస్థ సలహాదారు ఎస్ఎల్ఎన్ స్వామి, గౌరవాధ్యక్షుడు కె.మునిగిరీష్, కె.వెంకటేశ్వర్లు, పి.నిస్సార్ అహ్మద్, జగదీష్, మల్లికార్జునరావు, సుబ్రమణ్యంరాజు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

### నిత్యాన్నదానానికి రూ.1.51 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నిజామాబాద్‌కు చెందిన కే రవికుమార్ శర్మ రూ.లక్ష, హైదరాబాద్‌కు చెందిన కే వాసుదేవన్ రూ.51,111 నగదు విరాళాన్ని చెక్కు రూపంలో సోమవారం ఆలయ ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డికి అందజేశారు. సోమవారం వారు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయం జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి చూసి, విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఏ వసంతమ్మ, గోవిందయ్య, రవి, పాలకమండలి సభ్యులు ఎం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

### పేకాటరాయుళ్ల అరెస్టు



నిందితులతో పోలీసులు

గూడూరురూరల్: పేకాట స్థావరంపై దాడులు చేసి, నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు గూడూరురూరల్ ఎస్ఐ బ్రహ్మానాయుడు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మండలంలోని కుందకూరు సమీపంలోని కొండకింద పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఎస్ఐ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు చేశారు. ఆ సమయంలో పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.51వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది శ్రీను, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

### ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



దక్కిలి: మండలంలోని డీ వడ్డిపల్లె గ్రామానికి చెందిన కల్లు శంకరయ్య అనే వ్యక్తి డయాలసిస్ కోసం చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన పింఛన్ లబ్ధిదారుడు కావడంతో ఆ గ్రామ వలంటీర్ చింతమాను భాగ్యలక్ష్మి సహచర వలంటీర్ మీనాతో కలిసి సోమవారం చెన్నైకి వెళ్లి డయాలసిస్ పింఛన్ రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా శంకరయ్య కుటుంబ సభ్యులు వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

కోట: నివాళులర్పిస్తున్న ఎంపీపీ అంజమ్మ



చిల్లకూరులో..



గూడూరురూరల్: విశ్రాంత ఉద్యోగుల భవనంలో..



సూళ్లూరుపేట బస్టాండ్ సెంటర్‌లో..



సూళ్లూరుపేట రూరల్‌లో..



# మహనీయుల అడుగు జాడల్లో నడుద్దాం

సైదాపురం/వెంకటగిరి రూరల్: మహనీయుల అడుగు జాడల్లో నడుద్దామని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో సోమవారం గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ భానుప్రియ, కమిషనర్ వెంకట్రామయ్య, పట్టణ అధ్యక్షుడు ఢిల్లీబాబు, నేతలు వీ కార్తీక్‌రెడ్డి, బాలయ్య, ఉమామహేశ్వరి, లక్ష్మి, సుబ్బారావు, నారాయణ, శంకరయ్య, చంద్రశేఖర్, వీ కృష్ణయ్య, టీ చెంచయ్య, మురళి పాల్గొన్నారు.

**9వ బెటాలియన్‌లో..**

వెంకటగిరిరూరల్: పట్టణంలోని 9వ బెటాలియన్‌లో కమాండెంట్ పి ప్రకాష్ అధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఆనంద్ కన్నా, ఆర్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు. అలాగే వెలమపాళెంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.

**కోటలో..**

కోట: బజారువీధిలోని గాంధీ విగ్రహానికి ఎంపీపీ దాసరి అంజమ్మ, ఎంపీడీఓ భవానీలు పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, నాయకులు సీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**చిల్లకూరులో..**

చిల్లకూరు: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమ్యస్వాతి పాల్గొన్నారు.

**చిట్టమూరులో..**

చిట్టమూరు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.



గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేదురుమల్లి

**గూడూరులో..**

గూడూరురూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరణాలవీధి యువత ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

**సూళ్లూరుపేటలో..**

సూళ్లూరుపేట: పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి చెంగాళమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ బాలచంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పీ పద్మామిల్టన్, చిన్ని సత్యనారాయణ, కమిషనర్ ఎన్ నరేంద్రకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు కే శేఖర్‌రెడ్డి, నేతలు రామ్మోహన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణారెడ్డి, ఎస్ సౌజన్య, ఎన్ చిట్టిబాబు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

**సూళ్లూరుపేట రూరల్‌లో..**

సూళ్లూరుపేట రూరల్: మండలంలో పలు చోట్ల గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోస్టు ఆఫీస్ ఆవరణలో పోస్టుమాస్టర్ పి.మధుసూదన్ ఆధ్వర్యంలో సిబ్బంది మొక్కలు నాటారు.

**తడలో..**

తడ: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి ఎంపీపీ రఘురెడ్డి, ఎంపీడీఓ ఆమోసుబాబు పూల మాల వేసి నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ కే వెంకటేష్, ఏఓ మురళీకృష్ణ పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆర్ముగం గాంధీకి నివాళులు అర్పించారు.

**పెళ్లకూరులో..**

పెళ్లకూరు: మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం, ఎంపీడీఓ సురేష్‌బాబు పాల్గొన్నారు.



మహాత్మగాంధీ చిత్రపటానికి నివాళిలర్పిస్తున్న 9వ బెటాలియన్ కమాండెంట్ పి ప్రకాష్, సిబ్బంది

**నాయుడుపేటలో..**

నాయుడుపేటటౌన్: పట్టణంలోని గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్ రెడ్డి, వైస్ చైర్మన్ జే వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు నాయకులు నివాళులు అర్పించారు.

**ఓజిలిలో..**

ఓజిలి: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**రాపూరులో..**

రాపూరు: మండలంలోని అన్ని కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ ప్రసన్న, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

**సైదాపురంలో..**

సైదాపురం: మండలంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఓజిలి: ఎంపీడీఓ కార్యాలయంలో..

**దక్కిలిలో..**

దక్కిలి: మండలంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ జీ రాజశేఖర్‌రెడ్డి, అధికారులు సిరాజుఉద్దీన్ ఖాద్రి, వెంకటేశ్వరపురం పాఠశాల హెచ్ఎం పెంచలయ్య, దేవులపల్లి మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాలాయపల్లిలో..**

దక్కిలి (బాలాయపల్లి): మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ రవీంద్రబాబు, బాలాయపల్లె సర్పంచ్ అంజలి పాల్గొన్నారు.



తడలో..



పెళ్లకూరులో..



నాయుడుపేటలో..



రాపూరులో.. ఎంపీపీ ప్రసన్న



సైదాపురంలో..

## వ్యవసాయ పనులకు ప్రాధాన్యం

పెళ్లకూరు: ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ సంబంధిత పనులకు ప్రాధాన్యత కల్పించాలని సర్పంచ్ కే శివకుమార్ అన్నారు. సోమవారం జీలపాటూరు, కొత్తూరు తదితర గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చెరువుల్లోకి వరదనీరు చేరుతుండడం, వ్యవసాయ పనులు చేపట్టేందుకు అన్నీ ప్రాంతాల రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ సంబంధిత పనులకు ప్రాధాన్యమిస్తూ ఉపాధి పనులు చేస్తే, రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏపీఓ దయానంద్ పాల్గొన్నారు.

**ఉపాధి పనులతో పేదలకు లబ్ధి**

ఓజిలి: ఉపాధి పనులతో పేదలకు లబ్ధి చేకూరుతుందని ఏపీఓ ఉషారాణి అన్నారు. మండలంలోని కురుగొండలో ఉపాధి పనులను గుర్తించేందుకు సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఏపీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను ముమ్మరంగా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలక్ష్మి, టీఏ మహేష్ కుమార్, ఎఫ్ఏ టీ రవి తదితరులు పాల్గొన్నారు.



పెళ్లకూరు: మాట్లాడుతున్న సర్పంచ్ శివకుమార్

## తప్పు చేసిన బాబుకు శిక్ష తప్పదు

నాయుడుపేటటౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు రూ.కోట్ల నిధులు అక్రమంగా కాజేసి చేసిన తప్పునకు శిక్ష అనుభవించక తప్పదని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఎమ్మెల్యే నాయకులతో కలసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో చేసిన అవినీతి బయట పడి పోలీసులు అరెస్టు చేసి, ఆయన్ని రిమాండ్‌లో ఉంచారన్నారు. పలు అవినీతి కేసుల్లో వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని విమర్శించారు. అయితే స్కిల్ స్కామ్‌లో అడ్డంగా దొరికిన చంద్రబాబు గురించి ఆ పార్టీ నేతలు మొసలి కన్నీళ్లు కార్చుతున్నారన్నారు. గాంధీ ఆత్మ క్షోభించేలా ఆయన జయంతి రోజున చంద్రబాబుతోపాటు టీడీపీ నేతలు సత్యగ్రహ దీక్షలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు టీ సుబ్రహ్మణ్యం రెడ్డి, కే రాజారెడ్డి, కే మాధవ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం సోమశేఖర్ రెడ్డి, కార్యదర్శి కిషోర్ యాదవ్, ఎంపీపీ ధనలక్ష్మి, కే జయరామయ్య, బీ మల్లికార్జునరెడ్డి, రత్నశ్రీ, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

**ప్రజారోగ్యానికి పెద్దపీట**

ప్రజారోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలను తీర్చిదిద్దారన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా ప్రతి ఇంటికి వైద్యాధికారులను పంపి, వారి ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టేలా ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్ఐఏ సోదాలు

చిల్లకూరు: మావోయిస్టుల సానుభూతిపరులు అనే అనుమానంతో తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం అల్లీపురంలో నివాసం ఉండే ఉమ్మడి నెల్లూరు జిల్లా కులనిర్మూలనా పోరాట సమితి అధ్యక్షుడు కావలి బాలయ్య ఇంట్లో, తిరుపతికి చెందిన న్యాయవాది క్రాంతి చైతన్య ఇంట్లో సోమవారం జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. చెన్నై ప్రాంతానికి చెందిన నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ డీఎస్పీ రంజిత్ సింగ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో పాటుగా ఎన్ఐఏ అధికారులు సంయుక్తంగా బాలయ్య ఇంటిని చుట్టుముట్టి కుటుంబ సభ్యులతో పాటు ఇంటిలో ప్రతి వస్తువులను క్షుణంగా పరిశీలించి అవసరమైన పలు పత్రాలను వారు సీజ్ చేసి తీసుకెళ్లారు. ఉదయం 6–40గంటలకు ఇంటిలో ప్రవేశించిన ఎన్ఐఏ అధికారులు 10–40 గంటల వరకు సుమారు 4 గంటల పాటుగా విచారణ చేపట్టారు. అనంతరం బాలయ్యను నవంబర్ నెల 2 వ తేదీన హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కార్యాలయంలో జరిగే విచారణకు హాజరు కావాలని నోటీసును అందించారు. అలాగే తిరుపతి పట్టణంలోని ప్రముఖ న్యాయవాది క్రాంతి చైతన్య ఇల్లు, కార్యాలయాల్లో కూడా ఏక కాలంలో ఎన్ఐఏ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో ఈయన నక్సల్స్‌తో కలసి పని చేశారనే అనుమానాలు ఉండడంతోనే ఇలా సోదాలు చేసినట్లు తెలుస్తుంది. అనంతరం న్యాయవాది మాట్లాడుతూ గతంలో మ్యాచింగ్ ఫండ్‌కు సంబంధించిన కేసు విచారణ నిమిత్తం వచ్చినట్లు అధికారులు చెప్పారు. సెల్‌ఫోన్‌తోపాటు పుస్తకాలు ఆదివాసులపై రాష్ట్ర కార్యదర్శి ఇచ్చిన నివేదికలను సీజ్ చేశారని తెలిపారు.

## ఆరోగ్య సురక్ష విజయవంతం చేయండి

సైదాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలని ఎంపీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని కొమ్మిపాడు సచివాలయం పరిధిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేపై పంచాయతీ, వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. మంగళవారం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆయన వెంట జేసీఎస్ కన్వీనర్ జీ శ్రీనివాసులురాజు, ఏఓ పురుషోత్తం శివకుమార్ తదితరులున్నారు.

**ముమ్మరంగా సర్వే..**

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ముమ్మరంగా జరుగుతోంది. మండలంలోని ఆర్‌వైజీ పాళెం, మర్లపూడి, అన్నంరాజుపల్లె, గంగదేవిపల్లె, చాగణం, రామసాగరం, చీకవోలు గ్రామాల్లో సోమవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. వైద్యులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ సురక్ష రోగుల పాలిట వరమని అన్నారు. ఇంటింటిని సందర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి యాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ

**పోలిరెడ్డిపాళెంలో..**

దొరవారిసత్రం: మండలంలోని పోలిరెడ్డిపాళెం, తనియాలి సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో సోమవారం వైద్య సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరిని పరీక్షించి వారి వారి ఆరోగ్య స్థితి గతులు తెలుసుకున్నారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు చేసి, మందులు అందజేశారు.

## కాలువల్లో పూడిక తీయాలి

చిట్టమూరు: ఆరూరు పంచాయతీలో ప్రధానంగా పంట కాలువలు పూడి పోయి ఉన్నాయని, పంట కాలువ పూడికతీత పనులు మొదటగా చేపట్టాలని రైతులు అధికారులను కోరారు. మండలంలోని ఆరూరు సచివాలయంలో సోమవారం ఉపాధిహామీ పథకంలో పనుల గుర్తింపునకు గ్రామసభ నిర్వహించారు. 2024–2025 సంవత్సరానికి పంచాయతీలో ఏ పనులు చేయాలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నయ్య, టెక్నికల్ అసిస్టెంట్ శరత్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కల్యాణ రాయబారం

చిట్టమూరు: మల్లాం గ్రామంలోని శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన స్వామివారి కల్యాణ రాయబారం భక్తులను ఆకట్టుకుంది. ఈశ్వరుడు కుమారుడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి దేవేంద్రుడు కుమార్తె దేవసేనను ఇచ్చి కల్యాణం జరిపేందుకు సప్తమహర్షులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తరపున దేవేంద్రుని వద్దకు పెద్దలుగా వెళ్లి దేవసేనను సుబ్రహ్మణేశ్వర స్వామికి ఇచ్చి వివాహం జరిపించమని కోరే విధానాన్ని వేద పండితులు కళ్లకు కట్టినట్టు వేద మంత్రాలాపనతో జరిపించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు చందనాలంకరణ చేసి, గ్రామోత్సవం నిర్వహించారు. మంగళవారం స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సాయికుమార్‌రెడ్డి తెలిపారు.



స్వామి,అమ్మవార్ల ఊరేగింపు

## పింఛన్ పంపిణీ 97శాతం పూర్తి

దొరవారిసత్రం: మండలంలోని 4,975 మందికిగాను సోమవారం సాయంత్రానికి 4,807 మందికి పింఛన్ నగదు అందజేసి 97 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీఓ సింగయ్య తెలిపారు. మిగిలిన వారికి కూడా అందజేస్తామన్నారు. వలంటీర్లు, సచివాలయం సిబ్బంది లబ్ధిదారుకుల పింఛన్ నగదు అందజేసే విషయంలో ఎంతో ఉత్సాహంగా పని చేసి లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. లబ్ధిదారులు వారికి సహకరించాలన్నారు.

# ప్రతి ఒక్కరికీ పోలేరమ్మ దర్శన భాగ్యం



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న నేదురుమల్లి, చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

సైదాపురం/వెంకటగిరిరూరల్: పోలేరమ్మ జాతరలో ప్రతి ఒక్కరికీ అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి, గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది వైభవంగా జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగ నిర్వహించనున్న తరుణంలో ఈ ఏడాది భక్తుల సంఖ్య అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇందుకు ఆదివారం నిర్వహించిన అమ్మవారి ఘటోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిదర్శనంగా నిలిచాయన్నారు. అలాగే వెంకటగిరి రాజా కుంటుంబీకులు సాయికృష్ణయాచేంద్ర సూచనలు, సలహాలు మేరకు పోలేరమ్మ జాతరను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామన్నారు. జాతరలో క్యూల పద్ధతుల్లో మార్పులు చేసినట్లు తెలిపారు. వీఐపీ పాసులు పూర్తిగా రద్దు చేసి రూ.200, రూ.500 క్యూలైన్, ఉచిత దర్శన జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. రూ. 200 క్యూలైన్ పట్టణంలోని పాత బస్టాండ్ సాయిబాబా మందిరం వద్ద నుంచి పోలేరమ్మ ఆర్చీ మీదుగా అమ్మవారి ఆలయం వైపుగా దర్శనం, రూ. 500 క్యూలైన్ రాజా ప్యాలెస్ మీదుగా అమ్మవారి ఆలయం, బొమ్మడికాలు వైపుగా దర్శన క్యూలైన్‌లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి పాత బస్టాండ్ శ్రీరాముల వారి గుడి, రాజా ప్యాలెస్, బొమ్మిడికాలువ, వాహనా పార్కింగ్ స్థలాల వద్ద కౌంటర్లను ఏర్పాటు చేసి టికెట్లు విక్రయించనున్నట్లు తెలిపారు. కుమ్మరిగుంట సాయిబాబా దేవస్థానం ఎదురుగా, వెనుక వైపున ఉన్న ఖాళీ స్థలాలు, మదర్ అకాడమీ పాఠశాల వద్ద వాహనా పార్కింగ్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అ

**పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం**

వెంకటగిరిరూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉండేందుకు దోహద పడుతుందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ కార్మికులను సన్మానించి దుస్తులను పంపిణీ చేశారు.

**జాతరలో సమన్వయంతో పనిచేయాలి**

వెంకటగిరిరూరల్: పోలేరమ్మ జాతరలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి జాతరలో అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ భానుప్రియ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీ బాబు, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, ఉమామహేశ్వరి, విప్ పీ లక్ష్మి, కౌన్సిలర్లు సుబ్బారావు, నారాయణ, శంకరయ్య, డీ రాధ, శ్రీనివాసులు, చంద్రశేఖర్, కమిషనర్ వెంకటరామయ్య పాల్గొన్నారు.